
# సెలవు

పులిచెర్ల సాంబశివరావు




"మనిషికి మంచితనాన్ని మించిన గొప్ప అర్హత లేదండీ!" అన్నారు వీరస్వామిగారు.

"కరెక్టుగా చెప్పారండీ!" అన్నాను నేను ఆయనతో పూర్తిగా ఏకీభవిస్తూ!

ఇక ఆయనకు సంభాషణ ఎలా పొడిగించాలో తెలియక "టయిమయిందిగా వెళదామా!" అన్నారు. నేను ష్టాఫ్‌రూంలో చుట్టూ చూశాను. ఇంగ్లీషు డిపార్ట్‌మెంటులో సుబ్రహ్మణ్యంగారు కాంపోజిషను పుస్తకాలు దిద్దుకుంటున్నారు. చివరిగంట కావడానికి ఇంకా పదిహేను నిమిషాలు టయిముంది. కానీ అయిదవ పీరియడు పూర్తి కాగానే చాలామంది లెక్చరర్లు ఇళ్లకు వెళ్ళిపోయారు. రోజూ యింతే! క్లాసులున్న వాళ్ళూ, ఒకరిద్దరు భయస్తులూ తప్ప అంతా ఆరవగంటలో వెళిపోతారు

"ఏమిటి ఆలోచిస్తున్నారు? మన పన్లైపోయిన తరవాత కూడా ఇక్కడెందుకూ? మన ఈ ఒక్క కాలేజీలో తప్ప ఎక్కడా ష్టాఫ్ చివరిగంటలో కాలేజీలో ఉండాలనే నిబంధన లేదు. అంతగా ప్రిన్సిపాల్ పిలిచి లాష్టు అవర్ ఎందుకు వెళ్లిపోయారంటే సమాధానం ఉండనే ఉంది!" అన్నారు వీరస్వామిగారు.

'ఏమిటి?' అన్నట్లు చూచాను.

"ఏముందీ! ష్టాఫ్‌రూం ఒక మురికికూపంలాగా తయారయింది సార్! ఇక్కడ ఉన్నంతసేపూ వాడిమీద వీడూ, వీడిమీద వాడూ పితూర్లు చెప్పుకోవడం వీళ్ళపని. అందుకే వీళ్లమధ్య ఉండే బదులుగా ఇంటికెళి విశ్రాంతిగా మరునటి రోజు క్లాసులకు ప్రిపేర్ అవటం మంచిది గదా అని ప్రిన్సిపాల్‌గారికి చెబుతా!"

"భలే సమాధానం సిద్ధం చేశారే!" అన్నా నవ్వుతూ. నాకు తెలుసు, వీరస్వామిగారు ముందుగా ఇంటికి పోయేది ఎందుకో! స్నాన పానాలు ముగించుకొని ఏ సినిమా హాలు దగ్గరో ప్రత్యక్షం కావడమే ఆయన మహదాశయం.

ఇద్దరం ష్టాఫ్ రూం నుంచి బయటపడ్డాం. మా కాలేజీ ఊరి చివర ఉంది. మెయిన్‌రోడ్డు అక్కడకు రెండు ఫర్లాంగులుంటుంది. కాలేజిని ఆనుకొని ఉన్న ప్లేగ్రౌండులో ఆటలు జోరుగా సాగుతున్నాయి. ఎవడో కుర్రాడు సైకిలు మీద పోతూ "ఒరే ఈరసామి! వస్తున్నాను ఆగరా!" అని ముందున్న తన స్నేహితుణ్ని పిలుస్తున్నట్లు నటిస్తూ పెద్దగా కేక వేశాడు.

మా యిద్దరికీ అర్థమైంది; వాడు అలా కేక వేసింది ఎందుకో! అయితే ఇద్దరమూ దాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. ఈ విద్యా విధానంలో అధ్యాపకులకు ఇలాంటి విషయాలు సర్వసామాన్యం మరి. అయినా వీరస్వామిగారు ఉండబట్టలేక "దొంగ ముండా కొడుకులికి బుద్ధి రాదండీ!" అన్నారు. నేను ఊరుకుంటే బావుండదని

"వెధవలు చూడటానికి ఎర్రగా బుర్రగా ఉంటారు కానీ తలల్లో మాత్రం బంకమట్టి ఉంటుందండీ!" అన్నాను. నా వ్యాఖ్యానంతో

ఆయనకు ఆ త్యాగికంగా కలిగిన మానసిక బాధ కొంత ఉపశమించిందనుకుంటా! వెంటనే అసలు విషయం మార్చారు.

"ఆ! ఈ వెధవ గొడవలకేం వచ్చింది లెండి! ఎప్పుడూ ఉండేదేగా! ఏదైనా మంచి విషయం మాట్లాడుకుందాం. మీరే సినిమాలు చూశారు?" అన్నారు వీరస్వామి గారు. ఆయనకు సినిమా పిచ్చి యెక్కువ. రోజూ ఓ గంటసేపైనా సినిమా చూడకుండా ఉండలేరు. ఆంధ్రాంగ్లం, తమిళ, కర్నాటక... అనే భేదభావం లేకుండా అన్ని సినిమాలూ చూస్తారు. మరునటిరోజు పెద్దగా షో ఫ్లోరంలో ఆ సినిమా సంగతులను వివరించి గూడా చెబుతారు. నిజానికి ఆయన్ని చూస్తే ఎవరికైనా ఈర్ష్య కలుగుతుంది. చీకూ చింతా లేకుండా జీవితం గడపగలుగుతున్నారు. సంతృప్తితో తృప్తిగా కాలం వెళ్ళబోస్తున్నారు. ఒక జీవితంలో ఆయనకు ఏ కోరికలూ, ఆశలూ, ఆశయాలూ లేవు. అప్పుడప్పుడూ అంటూ వుండేవారు "నా జీవితంలో ఒకే ఒక్క కోరికండీ! అదేమిటంటే నా చివరి క్షణాల్లో సాయిలెంట్ గ్రీన్ ఇంగ్లీషు చిత్రంలో చూపించినట్లుగా 70 యం. యం. స్టీరియో ఫోనిక్ సౌండుతో మంచి సినిమా చూస్తూ ప్రాణం వదలాలని!" అని.

ఇద్దరం మెయిన్ రోడ్డుమీదకు వచ్చి సిటీబస్సు ఎక్కాం.

## 2

"మనిషికి మంచితనాన్ని మించిన గొప్ప అర్హత లేదండీ!" అన్నారు వీరస్వామిగారు మరునటిరోజు గూడా! మొదటి గంట ఇద్దరికీ చెరో ఫ్యాను వేసుకొని ఇద్దరం మేము కుర్చీల్లో తిరిగ్గా కూర్చొని ఉన్నాం.


"ఏమిటి ఈ మాటను పదేపదే అంటున్నారు నిన్నగూడా ఇదే వాక్యం అన్నట్టు గుర్తు!"

"అవును. ఇక నా జీవితాశయం ఇదే! నేను ఏదైనా ఇతరులకు చెప్పే నీతి వాక్యమంటూ ఉంటే ఇదే! ఎన్నో సినిమాలు చూసిన తరువాత నేను ఈ నిర్ణయానికి వచ్చాను!"

ఆ గొప్ప నీతి వాక్యాల్లో గూడా సినిమా ప్రసంగం తెచ్చేసరికి నాకు నవ్వు వచ్చింది.

"మీరు సినిమాతో ముడి పెట్టకుండా ఏ సంగతి చెప్పరు గదా!" అన్నాను


# లక్షాధిపతి కావటానికి



వేలాది రూపాయలు ఖర్చుపెట్టనవసరంలేదు. మీరు కేవలం రు 464/-లను లేదా రు 24 లు ఖర్చుచేస్తే చాలును వేలాది ప్రజలు గెలుపొందారు. మీరు కూడా లక్షల రూపాయలు గెలుపొందవచ్చును. మీ పొదుపు డబ్బుతోపాటు బోనసు రు. 250 లు చేర్చి వాపసు తీసుకోండి.

త్వరపడండి! గెలుపే ధనము, మీ బహుమతులు మీకోసం ఎదురుచూస్తున్నవి. సభ్యత్వాలు త్వరితంగా భర్తీ కాబడుతున్నవి. మా భూదేవి గ్రూపు మొదటి డ్రా 30 మార్చి 1979న నెల్లూరులో తీయుటకు నిర్ణయించ బడినది.

ఉచిత దరఖాస్తుఫారం, స్కీము లిటరేచరు, మొదలైన వానికి సంప్రదించండి/వ్రాయుండి మీ సమీపములోని ఏజంటు లేదా గుజరాత్ సేవింగ్స్

For more details contact or write to

**GUJARAT SAVINGS**

Regional office:
Bank 5-1-751, Street, Kothi, Opp Taj Hotel, HYDERABAD-1 Tel. 57406
Gandhi Nagar Kotwari Building Basant Road, VIJAYAWADA Tel 72152
Dr S.N. Sahu Building Rani Hat, CUTTACK

46 22-6 Dondaparti, Station Road, VISHAKHAPATNAM 530 016
6 51 Market Road Near Clock Tower, Jagtiyal P O, KARIMNAGAR
Dr Subhedhar's clinic Gandhi Chowk, NIZAMABAD
6 5 Shastri Road KARIMNAGAR
Rashtrapati Road NALGONDA
8 77, Shah Bazar MEHABOOBNAGAR.
D No 23/11 40 Nerala Bldg Elluru Bazar GUNTUR 3
40/177, Nehru Road KURNOOL
24 151, K V P Bldg, Main Road RAJAHMUNDRY
Bose Road Opp Ramakrishna Theatre TENALI.
Subhash Road KAMAREDDY
Chandralok Building, 111 Sarojini Dev. Road Opp Coromandal SECUNDERABAD 500 003
P V N Mansion, Seshapiran Street CHITTOOR
Near Ashok Talkies P O NIRMAL
Opp Cochin Cafe Trunk Road ONGOLE
21 186 Sowcar Fakir Saheb Street CUDDAPAH
P R Rao Bldg Main Road KAKINADA
Raja Building 3rd floor Opp Muncipal Bus Stand SRIKAKULAM
142, Prakash Road ANANTAPUR.
J V Muncipal Buildings Trunk Road, NELLORE
3 51 Sunder Talkies Road KHAMMAM
Atreya Vilas, Main Road MACHILIPATNAM 521 001
Ganesh Bhavan Hanamkonda Chowrasta, WARANGAL 506 001
College Road KADIRI
Door No 9/6 A, Gandhi Road PRODDATUR 516 360
Muncipal Building Up Stairs Room No. 3, ADONI
Urban Bank Road Near Batem BERHAMPUR ORISSA
Dr S N Sahu Building Rani Hat CUTTACK-7

**H.O 518, Kalbadevi Road, BOMBAY-400 002.**
**Tel : 316665-310533**

భారతదేశ మంతటా బ్రాంచీలు కలవు

మా తిరుపతి బ్రాంచి చిరునామా :

**2వ అంతస్తు, 490, బండ్లవీధి, తిరుపతి.**

# సెలవ

—అవునండి! సినిమా అంటే ఏమిటి? జీవితానికి ప్రతిబింబమే గదా! అసలు ఒక విధంగా చూస్తే మన జీవితాలన్నీ సినిమాలు గక ఏమిటి?"

నేను మౌనంగా వింటున్నాను.

"సినిమాలు మూడు గంటలయితే మన జీవితాలు ముప్పయి సంవత్సరాలో లేక అంతకు రెండింతలో! అంతేగదా! సినిమాలో కష్టసుఖాలూ, ప్రేమలూ పెళ్ళిళ్ళూ, రాగద్వేషాలూ చావు పుట్టుకలూ ఉంటాయి. మానవ జీవితాలూ ఇంతేగదా! ఇక సినిమాకూ మన జీవితానికీ తేడా ఏమిటి? కొందరి జీవితాలు కలర్‌లో 70 యం యం. లో సుందరంగా సాగిపోతాయి మరి కొందరి జీవితాలు బ్లాక్ అండ్ వైట్‌లో నడుస్తాయి!"

ఆయన అనర్గళంగా మానవ జీవితానికీ, సినీ కీగల సంబంధాలను ఉపన్యసిస్తుంటే నేను విస్తుపోయి వింటున్నాను

"ఇంకో విషయం చూడండి మూడు గంటలుంటుందనే నమ్మకంతోనే సినిమా ఆరంభింప బడుతుంది. కానీ మధ్యలో ఏం అవాంతరం వస్తుందో హాలు ప్రొప్రయిటర్‌కి కూడా తెలియదు గదా! ఫిలిం తెగిపోవచ్చు కరెంటు పోవచ్చు. ప్రొజెక్టరే చెడిపోవచ్చు మన జీవితమూ ఇంతే! సాఫీగా సాగిపోతుం దనే ఆశతోనే జీవనయాత్రను ప్రారంభిస్తాం మధ్యలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు అలా హఠాత్తుగా ఊహాతీతమైన సంఘటనలు జరిపించేదనినే విధి అంటారు — విధిచేతుల్లో మనం కీలుబొమ్మలం కాబట్టి బ్రతికిన నాలుగు రోజులూ అందరిచేతా మంచిపాడనిపించుకోవాలి. ఇతరులకు మన చేతనైనంత సాయం చెయ్యాలి వందరోజులు ఆడిన చెత్త సినిమా కంటే పదిరోజులు ఆడిన ఉత్తమ చిత్రమే ఎక్కువ కాలం ప్రజలకు గుర్తుంటుంది!"

గంట కొట్టడంతో ఇద్దరం డస్టర్లూ, అటెండెన్స్ రిజిష్టర్లూ తీసుకొని క్లాసు రూములవైపు నడిచాం

### 3

మళ్ళా మరుసటిరోజు గూడా మంచితనాన్ని గూర్చే వీరస్వామిగారు మాట్లాడారు రోజూ కేవలం సినిమా విషయాలే మాట్లాడేవారు కానీ ఈ మధ్య వీటితో దాంతోపాటు మంచితనాన్ని గూడా కలిపి మాట్లాడుతున్నారు. మా సంభాషణ సాగుతున్నంతసేపూ ఇంగ్లీషు లెక్చరరు సుబ్రహ్మణ్యంగారు కాంపోజిషను పుస్తకాలు దిద్దుకుంటూ అప్పుడప్పుడు మావైపు చూచి చిరునవ్వులు విసురుతూ ఉండేవారు. ఇవ్వాళ ఆయన సీటు ఖాళీగా ఉంది.

"ఏమిటీ మన సుబ్రహ్మణ్యంగారు కనబడటం లేదు ఈవేళ!" అన్నారు వీరస్వామిగారు.

"సెలవు పెట్టారండి!" అన్నాను.

"ఓహో డిసెంబరు దగ్గర పడుతోంది గదూ! సెలవలు మురిగిపోకుండా ఉపయోగించుకుంటున్నట్లున్నారు."

ఉద్యోగస్థుల్లో సెలవలు అధికంగా పెట్టేవాళ్ళకంటే పెట్టనివాళ్ళే అధికంగా ఉంటారు సెలవు పెట్టేవాళ్ళు కొద్దిమందే అయినా అధికారులు మాత్రం ఎక్కువమంది సెలవలు పెడుతున్నట్లుగా ప్రచారం చేస్తారు. ఆ భయం లేకపోతే మరీ విచ్చలవిడిగా సెలవలు పెట్టే ప్రమాదం లేకపోలేదు,

వీరస్వామిగారన్నారు.

"చూడండి! నేను ఉద్యోగంలో చేరి పదేళ్ళు అయింది మొత్తం పది సెలవలు గూడా పెట్టలేదు ఎప్పుడూ ఒక నిమిషం లేటుగా కూడా కాలేజికి రాలేదు అయితే ఏం లాభం? మనల్ని మెచ్చుకొని మేకతోలు కప్పరుగదా! పై పెచ్చు ఎప్పుడైనా పొరపాటున ఆలస్యంగా వచ్చినా, క్లాసుకి పోకపోయినా మెమోలు తప్పవు గదా! పాపం ఇన్నాళ్ళూ నిజాయితీతో పనిచేశాడులే అని జాలితలుస్తారా? లేదుగదా!"

నే నందుకున్నాను.

"అవుననుకోండి! కానీ మీరు చెప్పినట్లు మంచితనం, నిజాయితీ అనేవి మనిషికి ముఖ్యం గదా! మనం ఈ కోవలోకి చెందినవాళ మైనప్పుడు అబద్ధంచెప్పి ఎలా సెలవ తీసుకోగలం?"

"మంచి ప్రశ్న వేశారు. చెబుతాను వినండి. ధర్మసూక్ష్మం తెలుసుకోవటం కష్టం. అసలు ఏది సత్యం? ఏది అసత్యం? ప్రాణాలను కష్టపెట్టే సత్యం అసత్యం కంటే ఘోరపాపం. జీవులకు మేలు చేకూర్చే అసత్యం సత్యం కంటే గొప్పది."


ఎప్పుడూ సినిమా విషయాలు మాట్లాడే వీరస్వామిగారు భారత సారాన్ని అంతా కాచి వడపోసి సూక్ష్మంగా ఇలా చెప్పడం చూచి నవ్వుకున్నాను.

"నేను రేపు సెలవ పెడతాను!"

హఠాత్తుగా వీరస్వామిగారిలా అనడంతో ఆశ్చర్యపోయాను. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకోగూడా ఇప్పుడు అర్థమైంది.

"సెలవా? ఎందుకూ?" అన్నాను.

"ఎందుకా! ఇన్నాళ్ళూ సెలవ పేది లేకుండా పని చేసినందుకు! ఒక్క రోజు సెలవ పెడితే తప్పా? హాయిగా సెలవ పెట్టి ఇంటిదగ్గర పెళ్ళాం బిడ్డలతో కాల



క్షేమం చేస్తే మనస్సు కెంతో ఉల్లాసంగా ఉంటుంది!''

''దానికెలాగూ ఆదివారం ఉండనే ఉంది గదా. పైగా మనకు దసరా సెలవలూ, సంక్రాంతి సెలవలూ, ఎండాకాలం సెలవలూ ఉన్నాయి!''

''అక్కడే వుంది తమాషా. ఆ సెలవలు వేరు. కాలేజీ నడుస్తున్న రోజుల్లో సెలవలు పెడితేనే మజాగా వుంటుంది!''

నేనేం అనలేదు, అనడానికి ఏమీ లేదు గనక. ఆయన చెప్పిందీ నిజమే! అందులో వీరస్వామిగారివంటి వ్యక్తి సెలవు పెడితే ఎవరికీ ఆక్షేపణే ఉండదు. ఆయన అజాత శత్రువు గదా!

''సెలవకి కారణం ఏమి రాస్తారూ?''

''ఏముందీ, మామూలే! జ్వరం! ఇంట్లో పనులున్నాయని సెలవు పెడితే ఒప్పుకోరు గదా. అందుకే జ్వరం వల్ల బాధపడు తున్నాను, ఒక్కరోజు సెలవివ్వవల సిందని లీవ్ లెటర్‌మీద రాస్తాను!''

వెంటనే వీరస్వామిగారు లీవ్ లెటర్ వ్రాసి నా చేతి కిచ్చారు.

''రేపు తొమ్మిదిన్నరకల్లా వచ్చి ఈ లీవ్ లెటర్‌ను ప్రిన్సిపాల్‌గారి కివ్వండేం! మరచి పోయేరు ?'' అన్నారు నా భుజం తడుతూ. నేను సరేనన్నాను.

**4**

మరునాటిరోజు తొమ్మిది గంటలకే లాడ్జి సెంటరులో సిటీబస్సుకోసం నుంచున్నాను. మా వూళ్ళో సిటీబస్సులు పుష్పక విమానాలే అందులోనూ ఈ సమయంలో మరీనీ! కిట కిట లాడుతూ వస్తాయి. బస్సులో మంచోని పోవడమంటే ఎలాగో ఉంటుంది. జనం తక్కువగా ఉన్న బస్సు వస్తుందేమో అని ఆగాను. ఎన్నో బస్సులు వచ్చాయి; పోయాయి. అన్నీ అలాగే ఉన్నాయి. టయిం చూస్తే తొమ్మిదిన్నర అయింది. ''తొమ్మిదిన్నరకల్లా వచ్చి ఈ లీవ్ లెటర్‌ను ప్రిన్సిపాల్ గారికి ఇవ్వండేం!'' అని వీరస్వామిగారు చెప్పిన మాట గుర్తుకు వచ్చింది. ఇక లాభంలేదని అప్పుడే వచ్చి ఆగిన సిటీబస్సు ఎక్కాను. అందులో కెపాసిటీ కంటే మూడు రెట్లు జనాన్ని ఎక్కించారు. చేయి యెత్తిన చోటల్లా ఆనుతూ పోతున్నారు. నాకు చికాకూ, కోపమూ, అసహ్యమూ వేశాయి. నాకీ

# సెలవ

ఏం చేయగలను ? మనసులో నన్నూ నా దౌర్భాగ్యాన్నీ తిట్టుకుంటూ అరగంట సేపు ప్రయాణం చేసి చివరకు కాలేజీ చేరాను. వీరస్వామిగారి కిచ్చిన మాట తప్పానే అనే బాధతో ప్రిన్సిపాల్ రూం దగ్గరకు పరుగెత్తాను అక్కడ గోడ గడియారం పదిని సూచిస్తోంది. తర్వాత బెల్ మోగింది.

''ప్రిన్స్‌పాల్‌గారు ఇంకా రాలేదండీ!'' అన్నాడు ప్యూన్. రిజిష్టర్లో సంతకంచేసి వచ్చి ''అమ్మయ్య'' అనుకుంటూ అక్కడే నిలబడ్డాను. చిత్రం. నేనేదో హడావిడిగా


ది
న
ఆంధ్రపత్రికలో
త్రి
కలో
* నారీ దృక్పథం
* డాక్టరు కబుర్లు
* గ్రంథ సమీక్షలు
* రామాయణం
* దేవీ భాగవతం
చదవండి!


కొంప మునిగినట్లుగా పరిగెత్తుకొని వస్తే ఇక్కడ అసలాయనే లేడు. పోనీలే! ఈ విధంగానైనా నా మాట నిలబడింది...! ఇలా అనుకుంటూ వుండగానే అరగంట గడిచింది. స్కూటర్ శబ్దం వినబడింది. అది నా ప్రిన్సిపాల్‌గారిది.

ప్రిన్సిపాల్‌గారు లోనికి వచ్చి కూర్చున్నారు. నేను నమస్కారం చేశాను. ఆయన మొఖం సీరియస్‌గా వుంది. బట్టలు నలిగి వున్నాయి. ప్రిన్సిపాల్‌గారు జేబురుమాలుతో మొఖం తుడుచుకొని ''ఏమిటి?'' అన్నట్లు నావైపు చూశారు.

''మన వీరస్వామిగారికి జ్వరం వచ్చిందండీ! ఇవాళ సెలవు పెట్టారు. లీవ్ లెటర్ తెచ్చాను.'' అన్నాను గబగబా

ఆయన తదేకంగా నావైపే చూస్తున్నారు. ''వీరస్వామిగారికి జ్వరం'' అనే మాట వినేటప్పటికి ఆయన ముఖ కవళికలు మారిపోయాయి. ఇప్పుడాయన వదనంలో ఒక గంభీర భావం ద్యోతకమవుతోంది. కాని అది ఏ అర్థాన్ని చెబుతోందో నేను ఊహించలేకపోయాను. ఆయన తలవంచుకొని ఆ లెటర్‌వైపు దీక్షగా చూశారు.

''అందులో ఏముంది? దాన్ని ఇంత సేపు చూడాలా?'' నాకేమీ అర్థం కావటం లేదు

పది నిమిషాల తరవాత ప్రిన్సిపాల్‌గారు కన్నులెత్తి నా వైపు చూశారు. రెండు కన్నీటి బొట్లు ఆయన నేత్రాల వెంట జాలువారి వీరస్వామిగారి లీవ్ లెటర్ పై టపటప పడ్డాయి.

నా పరిస్థితి ఎలా ఉండాలో అలా ఉంది అసలే ఆయన మౌనానికి అర్థం తెలియక తికమక పడుతున్నవాణ్ని ఇప్పుడీ కన్నీళ్ళు చూచి బెంబేలు పడ్డాను.

ప్రిన్సిపాలు గారు కన్నీళు తుడుచుకున్నారు. దుఃఖాన్ని దిగ మింగుకొని గద్గద స్వరంతో చెప్పసాగారు.

''నేను తొమ్మిదింబావుకే బయలుదేరి కాలేజీకి వస్తున్నాను. మీకు తెలుసుగా మా యింటి దారిలోనే ఆనంద మహలు ఉన్నదని! అందులో ఇవాళ క్రొత్త సినిమా విడుదలైంది. రోడ్డంతా జనం వున్నారు. నేను స్కూటర్ దిగి ఎలాగో జనాన్ని తప్పించుకొని వస్తుండగా పెద్ద కలకలం చెలరేగింది. ఎవరో లెక్చరర్ చనిపోయాడని వినబడ్డది నేను వెళ్ళి చూద్దును గదా మన వీరస్వామిగారే! పూర్ ఫెలో ! సినిమా క్యూలో నుంచుని వుండగా ఒక్కసారిగా తొక్కిసలాట ప్రారంభమైనదట! ఆ వత్తిడిలో మన వీరస్వామిగారు ప్రాణాలు పోగొట్టుకున్నారు. పాపం! నేనే ఆయన శరీరాన్ని రిక్షాలో పెట్టుకొని ఇంటిదగ్గర అప్పగించి వచ్చాను. ఎంత పుణ్యాత్ముడాయన! ఎప్పుడూ ఒక్క సెలవ గూడా పెట్టి ఎరుగని మహానుభావుడు...''

ప్రిన్సిపాలుగారు ఇంకా ఏమేమో చెప్తున్నారు గాని నాకు వినబడలేదు !